

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
ఆదివారం | 8 జూన్ 2025
పేజీలు 8


## చమర్తికి ఘనస్వాగతం పలికిన కోన రాచపల్లి తెలుగు తమ్ముళ్లు

**-శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న చమర్తి**

**-కోన రాచపల్లి నందు బండలాగుడు పోటీలను ప్రారంభించిన చమర్తి**

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:**శనివారం ఒంటిమిట్ట మండలం కోన రాచపల్లి గ్రామస్తులు ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారి తృతీయ వార్షికోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కి గ్రామస్తులు బ్యాండ్ వాయిద్యాల మధ్య టపాసులు పేలుస్తూ మిగతా 2లో



## టిడిపి కార్యకర్తల పార్టీ

**-కష్టపడ్డ వారికి పదవులు లభించడం ఎంతో ఆనందం,,,**

**-బాధ్యతలు తీసుకున్న వారు ప్రభుత్వ గౌరవాన్ని పెంచేలా పనిచేయాలి**

**-డిసిసి బ్యాంక్ చైర్మన్, డీసీఎంఎస్ చైర్మన్‌ను అభినందించిన చమర్తి**




**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అంటేనే కార్యకర్తల పార్టీ అని, కష్టపడ్డ కార్యకర్తలకు వారి కష్టానికి ప్రతిఫలం లభిస్తూ నామినేటెడ్ పోస్టులు రావడం చాలా ఆనందకరమని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియ చేశారు. శనివారం కడప టౌన్ మాధవి కన్వెన్షన్ కళ్యాణ మండపం నందు నూతన డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, మరియు డీసీఎంఎస్ చైర్మన్ గా జయప్రకాశ్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరై ఇరువురిని సన్మానించిన రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చమర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలోనే 70 శాతం సంక్షేమ పథకాలను అమలు చెయ్యడం జరిగిందని, అంతే కాకుండా తెలుగుదేశం పార్టీలో కష్టపడే మిగతా 2లో

## పర్యావరణ పరిరక్షణ - భవిష్యత్తుకు రక్ష

**-పర్యావరణ పరిరక్షణ " అందరి బాధ్యత**



**రాజంపేట, మేజర్ న్యూస్:** మనిషి సాంకేతికంగా ఎంత పురోగమించినా, ఆధునికతను ఎంత ఆరాధించినా - ప్రకృతి లేకుండా మనిషి ఒక్క క్షణం కూడా బతకలేదు. అలాంటి ప్రకృతిని నాశనం చేస్తూ, మనమే మన జీవితాలను అంధకారం చేసుకుంటున్నాం.ప్రపంచం మొత్తంగా పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని గుర్తుంది, 1972లో స్టాక్ హెూరామ్ నగరంలో జరిగిన ఐక్యరాజ్య సమితి "మానవ పర్యావరణ సదస్సులో ఈ దినోత్సవం పునాది పడింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం జూన్ లో "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" ఘనంగా జరుపుకుంటున్నారు. 1973లో జరిగిన మొదటి దినోత్సవం థీమ్ "ఓన్లీ వన్ ఎర్త్"-అది ఒక్క గ్రహమే మనకుంది. అది చెడితే మనమంతా చేజారిపోతాం అనే బోధనతో జరిగింది.

**2025 థీమ్ ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం**

ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రధాన అంశం "ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన ఈ అంశం ద్వారా పరిశుభ్రత, పునర్వినియోగం, సమిష్టి బాధ్యత, పర్యావరణ వ్యాయం వంటి విలువల్ని సమాజానికి చాటి చెబుతోంది. ఈ కార్యక్రమానికి యూన్ఇపి (యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్) నాయకత్వం వహిస్తోంది.




**2025 ఆతిథ్య దేశం: దక్షిణ కొరియా (ఔజు ద్వీపం)**

ఈ ఏడాది కార్యక్రమానికి ఆతిథ్యమిస్తోంది రిపబ్లిక్ ఆఫ్ కొరియా. అందమైన జేజు ద్వీపం ఈ సారి ప్రపంచానికి పర్యావరణ శ్రద్ధకు ప్రతీకగా మారుతోంది. అక్కడి ప్రభుత్వం 2040 పర్యావరణ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ, రీసైక్లింగు పెంపొందిస్తూ, మూలస్థాయిలోనే చెత్తను వేరు చేసే విధానాలను అమలు చేస్తోంది.

**ప్లాస్టిక్ కాలుష్యం మానవాళికి ముప్పు**

ప్రపంచవ్యాప్తంగా 11 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ చెత్త ప్రతి సంవత్సరం నీటిలోకి చేరుతుంది. భారతదేశం ఏటా 9.4 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి చేస్తోంది.

నగరాల్లో చెత్త వ్యవస్థపై పూర్తిగా నియంత్రణ లేకపోవడం, మైక్రోప్లాస్టిక్లు నేలల్లో పేరుకుపోవడం, జలవనరుల కాలుష్యం, జీవవైవిధ్య నష్టం ఇవన్నీ ప్లాస్టిక్ విపత్తులకు ఉదాహరణలు. సముద్ర జీవులు వాటిని ఆహారంగా తినడం వల్ల సముద్ర పర్యావరణ వ్యవస్థ అస్తవ్యస్తమవుతోంది. ప్రతి సంవత్సరం 5 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ కాల్చడం విషపూరిత వాయువులను విడుదల చేస్తోంది. అది జీవుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది.ఆర్థికంగా కూడా ప్రపంచానికి 300, 600 బిలియన్ల నష్టం వాటిల్లుతోంది.

**మన బాధ్యత ఏమిటి?**

పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రతి మనిషి పాత్ర కీలకం. మనం తీసుకునే చిన్నచిన్న నిర్ణయాలు... భవిష్యత్ ప్రపంచానికి ఓ గొప్ప బహుమతి కావొచ్చు.

**ఒకసారి వాడేసే ప్లాస్టిక్ ను నిషేధించండి**

పునర్వినియోగదగిన వస్తువులు ఉపయోగించండి.ప్లాస్టిక్ కవర్ల స్థానంలో జ్యూబే/కాటన్ బ్యాగులు వాడండి చెత్తను వేరు చేయండి భౌతిక, జీవ, రీసైకిలబుబ్ మిగతా 2లో



సూర్య
www.suryaa.com
ఆదివారం
8 జూన్ 2025

## ప్రతిభ అవార్డుకు ఎంపికైన సెయింట్ జోసెఫ్ విద్యార్థులు




**నందలూరు మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షల్లో తమ ప్రతిభను కనబరిచి మండలాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు జిల్లా కేంద్రాల్లో ప్రతిభ అవార్డులు 2025 బహుకరణ చేయనున్నారు. దీనికి నందలూరు మండలం నందు గల సెయింట్ జోసెఫ్ పాఠశాల నుండి ఇద్దరు అమ్మాయిలు హుమెరా తబసుమ్ మరియు సుమియా బేగ్ ఎంపిక కావటం ఎంపిక కావటం చాలా గర్వకారణం అని పాఠశాల కరెస్పాండెంట్ భూమన శివ శంకర్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల నాణ్యమైన విద్యను అందించటానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు కమలకు , ఉపాధ్యాయ సిమ్మందికి మరియు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం

### - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం మేజర్ న్యూస్:** ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం చిన్నమండెం మండలం బో రెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఎన్నో ఏళ్లుగా రాయచోటి నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారానికి నోచుకోక ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు ,భూ కబ్జాలు మీద అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని వీటిపై ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఎన్నో ఏళు ్లగా రాయచోటి నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారానికి నోచుకోక ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు ,భూ కబ్జాలు మీద అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని వీటిపై ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు.

## శేఖర్ స్వీట్స్ అధినేత ముత్తుస్వామి అస్తమయం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శేఖర్ స్వీట్స్ వ్యవస్థాపకులు ముత్తుస్వామి వయోభారంతో శనివారం కన్నుమూశారు. ఆయన మృతి పట్ల పట్టణంలోని పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. నాణ్యమైన నేతి మిఠాయిలను శేఖర్ స్వీట్స్ ద్వారా ప్రజలకు అందజేసి మదనపల్లి నియోజకవర్గంలోనే కాకుండా జిల్లాలోనే ప్రత్యేక స్థానం సంపాదించారన్నారు. అంతేకాకుండా శేఖర్ స్వీట్స్ అంటే ప్రజల్లో ఒక బ్రాండ్ ఏర్పడిందన్నారు. అటువంటి శేఖర్ స్వీట్స్ వ్యవస్థాపకులు ముత్తుస్వామి మృతి చెందడం బాధాకరమని పలువురు పేర్కొన్నారు. ఆయన అంత్యక్రియలు నేడు అనగా ఆదివారం ఉదయం 9 గంటలకు రోజా ఫ్లాట్స్ వద్ద స్వగృహం నుండి ప్రారంభమై గారబురుజులో జరుగుతాయని కుటుంబ సభ్యులు వెల్లడించారు.

## మంచి అధికారులను ఒంటిమిట్ట మండలానికి వేయించండి

### -రవాణా మంత్రికి ఒంటిమిట్ట మండల టిడిపి నాయకుల వినతి

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** కడప పట్టణం లోని మాధవి కన్వెన్షన్ సెంటర్లో జరిగిన డిసిసిబి, డిసిఎంఎస్, చైర్మన్ల ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రవాణాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని ఒంటిమిట్ట మండల నాయకులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా మండలానికి మంచి అధికారులను వేయించి ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వరంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకుడు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య మంత్రిని కోరారు. ముఖ్యంగా మండలంలో రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు వారి సమస్యల పరిష్కారం పట్ల ఆశాఖ అధికారులు స్పందించడం లేదని వైస్సార్ ప్రభుత్వంలో ఏ విధంగా వ్యవహరించారో అదే శైలిని కొనసాగిస్తున్నారని నాయకులు మంత్రికి వివరించారు. తాను ఈనెల 19వ తేదీ వరకు నియోజకవర్గంలో అందుబాటులో ఉంటానని ఆయన నాయకులకు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మండల సీనియర్ నాయకులు చింతరాజుపల్లి బొడ్డే వెంకటరమణ, రాజుగుడుపల్లి ఎంపిటిసి ప్రతినిధి నల్లగొండ సుబ్బారెడ్డి, మామిళ్ళ రామకృష్ణయ్య, యువ నాయకులు వినోద్ రెడ్డి, బాలకృష్ణ, శ్రీరామ్ బుడ్డు రాయల్, మఠం రాజు తదితరులు ఉన్నారు.



## ఇంటర్మీడియట్ ఇంప్రూవ్మెంట్ నందు శ్రీవికాస్ విద్యార్థుల ప్రభంజనం

### - కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపాల్ శివశంకర్ హర్షం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో మదనపల్లి పట్టణంలోని శ్రీ వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపాల్ శివశంకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులగాను స్టాన్లీ సెబాస్టియన్ 465,ఏ.రిహాన్ 454,ఏ.లాస్య 454,వి.అభిషేక్ 452,ఇ.రెడ్డి శేఖర్ 448,జి.విష్ణుతేజ 440, ఎస్.తౌఫిక్ బాషా 434,డి.హర్షవర్ధన్ 431,ఏ.యుగంధర్ 428 మార్కులు సాధించారని,బైపీసీ విభాగంలో 440 మార్కులకుగాను జిజియా అంజుమ్ 431,ఎం.లిఖితశ్రీ 424,ఏ.తస్మీయ 422, పి.మనోహర్ రెడ్డి 416,టి.గీతారాణి 411,ఎన్.ప్రీతిక 408 మార్కులు, సీఈసీలో 500 మార్కులకుగాను ఎస్.అబూ హురేరా 469, సి.విష్ణువర్ధన్ రెడ్డి 432,ఎస్.మహమ్మద్ లుక్మాన్ 428,ఎస్.హనా భాను 413,ఆర్.సాయి కిరణ్ 406 మార్కులతో అద్భుత ప్రతిభ కనబరిచారన్నారు. అంతేకాకుండా 400లకుపైగా మార్కులు 60 మంది విద్యార్థులు సాధించడం హర్షణీయమన్నారు. తొలి ప్రయత్నంలోనే తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి,జిల్లాస్థాయి ర్యాంకులు సాధించడం గర్వకారణమన్నారు. ఇంతటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు,కృషి చేసిన అధ్యాపకులకు,సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోనీ స్థానిక ఈద్గా మైదానంలో శనివారం బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం మత పెద్దలు ఆధ్వర్యంలో బక్రీద్ పండుగ నమాజును చదివారు. ఈ సందర్భంగా కుర్బానీ గొప్పతనం గురించి ముస్లిం సోదరులకు తెలిపారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాకు వేడుకోని దువా చేశారు. ఈద్గా మైదానంలో మండల కేంద్రంలోని ముస్లింలు భారీ సంఖ్యలో పాల్గొని బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ముస్లింలు ఒకరిని ఒకరు ఆలింగణం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**తంబళ్లపల్లెలో...**

తంబళ్లపల్లె మండలంలో శనివారం ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను వేడుకగా చేసుకున్నారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె పాత మసీదు, సిద్ధారెడ్డి గారి పల్లి మసీదుకు చెందిన ముస్లిం సోదరులు మసీదు నుండి దైవ స్తోత్రాలు పటిస్తూ ఊరేగింపుగా క్రాస్ రోడ్డులోని ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత ప్రబోధకులు బక్రీద్ పండుగ విశేషాలను వివరించారు. త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ పండుగని సమాజ హితం కోరి ప్రతి మానవుడు నిస్వార్థ సేవలో సేవలు అందించాలనే సందేశం బక్రీద్ పండుగ అందిస్తుందన్నారు. ప్రతి ముస్లిం సోదరుడు తమకు కలిగిన దాంట్లో కొంత భాగం ఇతరులకు పంచడమే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని హితోపదేశం చేశారు. అనంతరం ముస్లిం సోదరులు పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అదేవిధంగా గోపిదిన్నె, కొటాల, గంగిరెడ్డిపల్లి, కోసువారిపల్లి, ఎద్దుల వారి పల్లి, రేణిమాకులపల్లి, కుక్క రాజు పల్లిలోని ముస్లింలు బక్రీద్ పండుగను వైభవంగా నిర్వహించుకుని పేదలకు దానధర్మాలు నిర్వహించారు.

**పెద్దమండ్యంలో...**

పెద్దమండ్యం మండలంలోని గ్రామపంచాయతీ జామియా మజీద్ ఈద్గా వద్ద శనివారం త్యాగానికి ప్రతీక అయిన పవిత్ర బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు వేకువ జాము నుంచి పుణ్య స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలను ధరించి ప్రత్యేక ప్రార్థనలు జరుపుకొని ఒకరికొకరు ఈద్ ముబారక్ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు ఎంతో పవిత్రమైన బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఈద్-ఉల్-ఫితర్ బక్రీద్ శుభాకాంక్షలను, దీవెనలను హజరత్ అందించారు.

**సంబేపల్లిలో....**

దాన గుణాలకు త్యాగాలకు ప్రతీక బక్రీద్ అని ముస్లిం పెద్దలు పేర్కొన్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని దేవపట్ల, ఎస్ సోమవారం, శెట్టిపల్లి, గున్నికుంట్ల,దుద్యాల, పిఎన్ కాలనీ, మోట కట్ల, రౌతుకుంట, ఎర్రగుంట్ల గ్రామాల ముస్లిం సోదరులు ఉదయం నుండే ఈద్గాల వద్దకు వెళ్లి ఘనంగా ప్రార్థనలు చేశారు. బక్రీద్ త్యాగానికి దాతృతానికి ప్రతిక అల్లా నేర్పడని అందుకు అనుగుణంగా బక్రీద్ పండుగను జరుగుకుంటామని సహనం ఓర్పు దాతృత్వానికి త్యాగానికి ప్రతిగా అల్లా తన శరీరంలోని మాంసాన్ని దానం చేశారన్నారు. ముస్లిం సోదరులు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ పేదలకు, బంధువులకు, స్నేహితులకు మాంసాహారాన్ని పంచిపెట్టారు.

## బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించిన మైనార్టీలు



**రాజంపేట, మేజర్ న్యూస్:** బక్రీద్ పండుగ పర్వదినాన్ని శనివారం రాజంపేట ప్రాంతంలోని ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలు వేకువజాము నుంచే పుణ్యస్థానాలను ఆచరించి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని ఈద్గాకు వెళ్లి సామూహిక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ హజరత్ ఇబ్రహీం ప్రవక్త త్యాగనిరాతికి గుర్తుగా ఈదుల్ అజ్హా బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. వందలాదిమంది ముస్లిం సోదరులు హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాధ్ హెగ్డే ఆధ్వర్యంలో పోలీసులు ఈద్గా మైదానాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# భక్తిశ్రద్ధల నడుమ బక్రీద్ పర్వదిన వేడుకలు

– ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : పట్టణంలో శనివారం భక్తిశ్రద్ధల మధ్య బక్రీద్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.మదనపల్లె పట్టణంలోని వేలాది మంది ముస్లిం మైనార్టీ సోదరులు స్థానిక బెంగళూరు రోడ్డులోని ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ ప్రత్యేక ప్రార్థనల్లో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా,హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్,వైఎస్ఆర్సీపి మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్,మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ఇస్లాం ప్రవక్త ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ జరుపుకుంటామని,ఈ పండగ సందర్భంగా ముస్లిం సోదరులు ఖుర్బానీని మూడు భాగాలుగా చేసి ఒక భాగం తమకు,మరో భాగాన్ని బంధువులకు,ఇంకో భాగాన్ని పేదలకు పంచిపెట్టి అందరూ సమానంగా వేడుకగా ఈ పండుగను జరుపుకుంటామని తెలిపారు.ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమద్ మాట్లాడుతూ శాంతి,సహనం మానవులు అలవర్చుకోవాలన్నారు.మహమ్మద్ ప్రవక్త బోధనలు మానవాళి సన్మార్గంలో నడిపిస్తాయన్నారు.అల్లా ఆశీస్సులతో ప్రజలంతా ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

# మతసామరస్యం,త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పర్వదినం

– జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు వెల్లడి – తనయుడితో కలిసి ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి శుభాకాంక్షలు



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్** : మతసామరస్యం,త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పర్వదినం నిలుస్తుందని జనసేన నాయకులు శ్రీరామ రామాంజ నేయులు పేర్కొన్నారు.శనివారం తనయుడు శ్రీరామ హరిహరన్,జనసేన పట్టణ అధ్యక్షులు నాయని జగదీష్,సోను,సుప్రీం హర్షలతో కలిసి ఎమ్మెల్యే షాజహాన్ నివాసానికి వెళ్లి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజ నేయులు మాట్లాడుతూ బక్రీద్ పర్వ దినం ముస్లింలకు ఎంతో పవిత్రమైందన్నారు.మదనపల్లి ఎమ్మెల్యే జహా ఆధ్వర్యంలో పట్టణంలో మతసామరస్యం వెల్లివిరుస్తోంద న్నారు.ఆయన నాయకత్వంలో నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతోందని కొనియాడారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.తనకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన టిడిపి,జనసేన,బిజెపి నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# నిస్సార్ అహ్మదుని కలిసిన రఘునాథ్ రెడ్డి,ఆవుల మల్లికార్జున

– పుష్పగుచ్ఛం అందజేసి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నాయకులు

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్** : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రఘునాథరెడ్డి, ఏపీవైజిపిఎస్ఎస్ అధ్యక్షుడు ఆవుల మల్లికార్జునలు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మదును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా వీరిని నిస్సార్ అహ్మద్ ఎంతో ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లా కృపాకటాక్షాలతోవర్షాలు సమృద్ధిగా కురిసి నియోజకవర్గం సుభిక్షంగా ఉండాల న్నారు.అనంతరం రఘునాథ్ రెడ్డి,ఆవుల మల్లికార్జున మాట్లాడుతూఅల్లాదయతోవైఎస్ఆర్సిపి బలోపేతం కావాలని, నిస్సార్ అహ్మద్ నాయ కత్వంలో దిగ్విజయంగా ముందుకు సాగాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గప్రజలతోనిస్సార్అహ్మద్మమేకమయ్యారని, నాయకులు, కార్యకర్తలకుటుంబాల్లోజరిగే శుభకార్యాలకు హాజరై వైఎస్ఆర్ సీపీలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నారని కొనియాడారు. 2029లో మదన పల్లి ఎమ్మెల్యేగానిస్సార్అహ్మద్,ఏపీ ముఖ్యమంత్రిగా మరోసారి జగన్మోహన్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



# ఎమ్మెల్యే జహాకి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన నాగూర్ వలి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి తెలుగుదేశం పార్టీ నాయకులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.శనివారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లా ఆశీస్సులతో నియోజకవర్గం ప్రజలు ఆనందంగా జీవించాలన్నారు.హిందూ సోదరులు ముస్లింలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలపడం మతసామరస్యానికి ప్రతీక అన్నారు.మత సామరస్యంలో మదనపల్లి పట్టణం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని కితాబునిచ్చారు. అనంతరం నాగూర్ వలి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా మహమ్మద్ షాజహాన్ బాషా ఏడాది కాలంలోనే ప్రజల అభిమానాన్ని చూరగొన్నారన్నారు.ఆయన నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే జహాకు అల్లా ప్రజలకు మరింత సేవచేసే శక్తిని ప్రసాదించాలని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలోబిటికళాశాలమాజీ కరస్పాండెంట్ వై.ఎస్ మునిరత్నం, నక్కలదిన్నె శీనా నాయక్,జి.వి.నాయుడు పాల్గొన్నారు.

# వెబ్ కౌన్సిలింగ్ వద్దు - మానువల్ కౌన్సిలింగ్ ముద్దు



**పుల్లంపేట ,మేజర్న్యూస్**: పుల్లంపేట మండల వనరుల కేంద్రం నందు అన్నమయ్య జిల్లా పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శీపాల ఉమామహేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం ముందు చెప్పిన విధంగానే ఎస్జిటి ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ జరపాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల పిఆర్టియు అధ్యక్షులు కే. సుబ్బారావు , ఎస్టియు అధ్యక్షులుసర్దార్హుస్సేన్ , ప్రధాన కార్యదర్శి సిద్దయ్యజిల్లా కార్యదర్శి హరినాథ్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి రమణ , జిల్లా కార్యదర్శి రమణ మూర్తి మరియు శ్రీనివాసులు శివరాం ప్రసాదు మొదలైన ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతిభ అవార్డు గ్రహీత ఇండ్లూరి రెడ్డి రాహిత్యకు అభినందన

**రాజంపేట,మేజర్ న్యూస్** : పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 596/600 మార్కులు సాధించిన రాజు స్కూల్ విద్యార్థి ఇండ్లూరి రెడ్డి రాహిత్యను కరస్పాండెంట్ చమర్తి జగన్మోహన్ రాజు అభినందించారు. స్థానిక రాజు హై స్కూల్లో శనివారం ప్రిన్సిపల్ వి. మోహన్ రెడ్డి తో కలిసి రెడ్డి రాహిత్యకు ప్రశంసా పత్రం షీల్డ్ను జగన్మోహన్రాజు అందజేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు విద్యపై మక్కువతో విద్యను అభ్యసించాలని కోరారు. తమ రాజంపేట పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులకు ప్రతి అవార్డులు తగ్గటం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. క్రమశిక్షణ కలిగిన విద్యను అందించడం తమ కళాశాలల ప్రత్యేకతని తెలియజేశారు.



# పవిత్ర హజ్ యాత్ర అరాఫత్ మైదానంలో ప్రార్థనలతో పూర్తి

– సమన్వయంతో హజ్ యాత్రికులకు అన్ని ఏర్పాట్లు – ఏపీ హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నుంచి హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులందరూ శుక్రవారం పవిత్ర అరాఫత్ మైదానంలో ప్రార్థనలు పూర్తిచేయడం జరిగిందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ నుండి హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులందరికీ అక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి,ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ పేర్కొన్నారు.రాష్ట్రం నుండి పవిత్ర హజ్ యాత్రకు వెళ్లిన మొత్తం 1618 మంది యాత్రికులు,పవిత్ర మక్కా నుండి బయలు దేరి,మీనా క్యాంపుకు,అక్కడి నుండి పవిత్ర అరాఫత్ మైదానానికి సురక్షితంగా చేరుకుని అరాఫత్ ప్రార్థనలు ఆధ్యాత్మిక వాతావరణంలో పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు.శుక్రవారం రాత్రికి ముజ్దలిఫాలో బసచేసి,శనీవారంఉదయంమీనాచేరుకొనితదుపరి హజ్ కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు.హజ్ యాత్రలో మొత్తం కార్యక్రమాలలో హజ్ యాత్రికులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తరఫున సౌదీ అరేబియా – ఇండియన్ కౌన్సులెట్ జనరల్ తో సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేయడం జరుగుచున్నదని తెలిపారు.ప్రస్తుత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా ప్రభుత్వం నియమించిన రాష్ట్ర హజ్ ఇన్ స్పెక్టర్లు,హాజీలతో అనుసంధానం చేయడం వలన హజ్ యాత్రికులకుసౌలభ్యంగామారిందనిపఠాన్ ఖాదర్ ఖాన్ వెల్లడించారు

# నూతన చైర్మన్‌లకు ఘన సత్కారం చేసిన సిద్ధవటం మండల టిడిపి నేతలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :**
డీసీఎంఎస్ చైర్మన్, యర్రగుండ్ల జయ ప్రకాష్, డిసిసి బ్యాంక్ చైర్మన్, సూర్యనారాయణ రెడ్డికి ఘనంగా సత్కరించిన మండల టిడిపి నేతలు ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు మోహన్‌రెడ్డిమండల కేంద్రమైన సిద్ధవటంలో శనివారంఆయన మాట్లాడుతూ పార్టీ కోసం అంకితభావంతో కృషి చేసిన జయ ప్రకాష్, సూర్యనారాయణ రెడ్డికి అరుదైన చైర్మన్ల పదవులు అలంకరించడంశుభ పరిమాణం అని కడప మాధవి ఫంక్షన్ హాల్‌లో వారికి ఘనంగా సత్కరించామని తెలిపారు సిద్ధవటం మండలంలో టిడిపి పార్టీకి అహర్నిశలు కష్టపడి ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరూ మన అధినేత చంద్రబాబు నాయుడు సూచించిన మార్గంలో పార్టీ కోసం కష్టపడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కస్టర్ ఇంచార్జ్ దశరథ రామానాయుడు, మాజీ మండల ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, మాజీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, డాక్టర్ వీరభద్రుడు , టిడిపి సీనియర్ నేత పుత్త బాబు, సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు వీరనాల రామచంద్ర, మురళి, హరి, తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇంటర్ ఇంప్రూవ్మెంట్ ఫలితాల్లో సత్తాచాటిన శ్రీ మదనపల్లె జూనియర్ కళాశాల

– రాష్ట్రస్థాయి మార్కులతో మెరిసిన విద్యార్థులు – కళాశాల కరస్పాండెంట్ ఎస్.మహేశ్వర్ రెడ్డి హర్షం






**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ ఇం ప్రూవ్మెంట్ ఫలితాల్లో శ్రీ మదనపల్లె జూనియర్ కళా శాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.ఈ సంద ర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎస్.మహేశ్వర్ రెడ్డి మాట్లా డుతూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కుల కుగాను పి.గంగోత్రి 466 (స్టేట్ సెకండ్), బి.దక్షిత 465 ,కె.భానుతేజ 465,ఎస్.ఎం.డి సిద్ధిఖ్ 465లతో (స్టేట్ థర్డ్),బి.జయ హర్షిత 464 (స్టేట్ ఫోర్త్), పి.సోమశేఖర్ 463,జి.మౌర్య తేజ 463 మార్కులతో రాష్ట్రస్థాయిలో ఐదోర్యాంకు కైవసం చేసుకున్నారన్నారు. అదే విధంగా బైపీసీలో 440 మార్కులకుగాను కె.అనీషా 428,ఎం.పద్మప్రియ 428,కె.ఎస్.ప్రియ 421 మార్కులు సీఈసీలో 500 మార్కులకు కె.రెడ్డి భాను 460 సాధించి సత్తాచాటారన్నారు.95 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం గర్వంగా ఉందన్నారు.సాధారణ విద్యార్థులచే అసాధారణఫలితాలు సాధించడం మా కళాశాల ప్రత్యేకత అన్నారు.ప్రతి ఏడాది తమ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయి ర్యాంకులు సాధిస్తున్నారని ఇందుకు ద్వితీయసంవత్సరం ఎంఈసీలో 1000 మా ర్కులకుగాను జి.యక్షిత 979 మార్కులు సాధించి రాష్ట్ర ప్రభుత్వంప్రక టించిన ప్రతిభ అవార్డుకు ఎంపిక కావడమే నిదర్శమ న్నారు. విద్యార్థుల కఠోరశ్రమ, అధ్యాపకులకృషి, తల్లిదండ్రు ల సహకారం ఎంతో ఉంద న్నారు.ఇదే స్ఫూర్తితో ము న్ముందు మరింతమెరుగైనఫలి తాలు సాధిస్తా మని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రస్తుతం కళాశాలలో అడ్మిషన్లు జరుగుతున్నాయని పదవ తరగతి-2025 ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల తల్లిదండ్రు లు వారి పిల్లలను మా కళాశాలలో చేర్పించి బంగారుభవిష్యత్తుకుబాటలువేయాలనిసూచించారు. మరిన్ని వివరాలకు కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన కోరారు.

# షైనింగ్ స్టార్ అవార్డ్సును కైవసం చేసుకున్న శ్రీ నలంద







**సిద్ధవటం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన షైనింగ్ స్టార్ అవార్డ్స్ కు ముగ్గురు విద్యార్థులు ఎంపిక అయ్యారని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణస్వామి తెలియజేశారు. వారు మాట్లాడుతూ 2024 - 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో అత్యంత ప్రతిభ కనపరచి షైనింగ్ సార్ అవార్డుకు ఎంపిక కావడం చాలా సంతోషకరమని అన్నారు. అందులో పి చంద్రిక 590 మార్కులు , వి.నిత్య 580 మార్కులు, డి.భాగ్యలక్ష్మి సాయి 579 మార్కులు సాధించి ఈ షైనింగ్ స్టార్ అవార్డ్స్ కు ఎంపికయ్యారని వారు తెలిపారు. ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య అభినందించారు వారు మాట్లాడుతూ మండలానికి ప్రభుత్వం ఆరు అవార్డులను ప్రకటించగా అందులో శ్రీ నలంద పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం ఆనందాయకం అని వారు అన్నారు.ఈ ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి జ్ఞాపిక, 20000 రూపాయల నగదు బహుమతి మరియు ప్రశంషాపత్రం ప్రభుత్వం తరపున అందజేయడం జరుగుతుందివారుతెలిపారు. అంతే కాకుండా ఇంతటి ఘన విజయాన్ని సాధించడానికి సహకరించిన అధ్యాపక బృందానికి తోడ్పాటును అందించిన తల్లిదండ్రులకు,విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# నక్కలదిన్నె ఈద్గా మైదానంలో బక్రీద్ వేళ ప్రత్యేక ప్రార్థనలు

– హాజరైన వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :**
బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం నక్కల దిన్నె ఈద్గా మైదా నంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు.ఈ ప్రార్థనలకు మదనపల్లి నియోజకవర్గం వైఎస్ ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హాజర య్యారు.ఇందులో భాగంగా ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నమాజు,దువా అనంతరం ఈద్ ముబారక్ చెప్పుకుంటూ కరచాలనం,ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ బక్రీదు ఆధ్యాత్మిక ప్రసంగం అనంతరం సర్వమానవాళి శాంతి కోసం,పాపాల విముక్తి కోసం అల్లాహ్‌ను వేడుకుంటారని తెలిపారు.కొందరు బక్రీద్ సందర్భంగా ఉపవాసాలు ఉంటారని,మరికొందరు ఈద్ కు ఒకరోజు ముందు రోజా ఉపవాసం పాటిస్తారని, ఇంకొందరుపండగరోజు ఈద్ నమాజు పూర్తయ్యే వరుకు ఏమీ తినకుండా వెళ్లి ప్రార్థనలు చేస్తారన్నారు. అల్లాహ్ సూచించిన ఇస్లాం ధర్మ సూత్రాల్లో తమ జీవితంలో పా టించాల్సిన పంచ నియమాలను పవిత్ర గ్రంథం ఖురాన్లో అల్లాహ్ సూచించారనివెల్లడించారు.అవే ఈమాన్ ,రోజుకు ఐదుపూటల నమాజ్,రోజా ,జకాత్, హజ్యాత్ర, ఆర్థికంగా శక్తి ఉన్న ప్రతి ముస్లిం జీవితంలో ఒకసారైనా హజ్ చేయాలని ప్రస్తావించారని తెలిపారు. బక్రీదు పండుగ అంటేనే త్యాగానికి చిహ్నం భావిస్తారని తెలియజేశారు.



# దాన గుణాలకు త్యాగాలకు ప్రతీక బక్రీద్

ఈద్గాల వద్ద ప్రార్థనలు



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** దాన గుణాలకుత్యాగాలకు ప్రతీక బక్రీద్ పండగ అని ఈద్గాలవద్దప్రార్థనలోమసీదు పెద్దలు పేర్కొన్నారు మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగవేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఉదయాన్నే తమ గ్రామాల సమీపం లోని ఈద్గాల వద్దకు వెళ్లి మసీదు మత పెద్దలుఇచ్చేసారాంశాన్ని విని దానం సాయం త్యాగం వంటి సుగుణాలు కలిగిన బక్రీద్ పండుగను ప్రజల్లో ఘనంగా జరుపుకోవాలని తమకు ఉన్నదాంట్లో పేదలకు సహాయ సహకారాలు అందించాలన్నారు బక్రీద్ పండగ అంటేనే దాన గుణాలకు సంబంధించిందనిపండుగరోజు దానధర్మాలు చేస్తే ఆ అల్లా క్షమిస్తాడని తెలియజేశారు సమాజ హితం కోసం మహమ్మద్ ప్రవక్త హజరత్ఇబ్రహీం త్యాగానికి ప్రత్యేకగా బక్రీద్ పండుగనుజరుపుకోవాలని బోధించాడన్నారు మండలవ్యాప్తంగాఉన్నముస్లిం మైనార్టీ సోదరులుతమఈద్గాలలోప్రార్థనలు చేసిన అనంతరం ఒకరికి ఒకరు ఆలింగణం చేసుకొని బక్రీద్పండుగశుభాకాంక్షలు తెలుపుకున్నారు

# మారమ్మ జాతరలో పాల్గొన్న మేడా విజయ శేఖర్ రెడ్డి



**నందలూరు మేజర్న్యూస్:** నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి పంచాయతీ లో గల గ్రామ దేవత మారమ్మ తల్లి తిరుణాలలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్రెడ్డిప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ వారి జాతర అనేది కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి మెలసి నిర్వహించచడంఆనవాయితీగావస్తుంది అని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు టిడిపి నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి ని ఘనంగా సత్కరించచడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందలూరు మండలం ముఖ్య టిడిపి నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ ప్రార్థనలు

**నందలూరు మేజర్న్యూస్:** నందలూరు మండలం ముస్లిం భక్తులు బక్రీద్ పండుగ సందర్భంగా పలు ఈద్ దర్గా నందు ప్రార్థనలు చేశారు . ఇది అల్లాహ్ పట్ల ప్రవక్త ఇబ్రహీం చేసిన అపారమైన విశ్వాసం మరియు త్యాగానికి గుర్తుగా జరుపుకుంటారు. ఈ పండుగ విశ్వాసం , దాతృత్వం మరియు సహనం అనే విలువలను మనకు గుర్తు ఈ ఈదుల్ అజ్హా (బక్రీద్) పండుగ చేస్తుంది. అన్ని మతాలు , జాతులు, కలిగిన ప్రజలకు ఒక అద్భుతమైన సందేశాన్ని కలిగి ఉంది అని గురువులయ్య వచ్చిన ముస్లిం భక్తులకు సందేశాన్ని అందించారు. మండలం లోని అరవపల్లీ దగ్గర ఉన్న ఈద్గా లో మరియు నాగిరెడ్డి పల్లి లోని జామియా మసీదు ప్రాంగణం లో అలాగే బస్టాండ్ వద్ద గల మసీదు ప్రాంగణం వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రార్థనలు చేశారు.




# త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ

మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** బక్రీద్ పర్వదినం సందర్భంగా శనివారం మండల కేంద్రమైన సిద్దోటం గ్రామ శివారులోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ టిడిపి నేత సయ్యద్ జవహర్ బాషా మాట్లాడుతూ త్యాగం, సహనం, ఐకమత్యానికి, ప్రతీక గా బక్రీద్ పండుగ నిలుస్తుందని, దైవ ప్రవక్త, ఇబ్రహీ, త్యాగ నిరతి, స్ఫూర్తితో, ప్రజలు,సత్యం,న్యాయం,ధర్మం,త్యాగం,సహనం,పరోపకారం, బాధ్యత భావాన్ని, అలపర్చుకోవాలని తెలిపారు దేవుడి దయతో ప్రజలందరూ, ఆరోగ్యంగా,సుఖశాంతులతోసంతోషంగాజీవించాలనిఆయన ఆకాంక్షించారు కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బి.కొత్తకోటలో భక్తి శ్రద్ధలతో ఈద్-ఉల్-అదా వేడుకలు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** బి.కొత్తకోటలో ముస్లీంలు భక్తిశ్రద్ధలతో ఈద్ – ఉల్ – అదా (బక్రీద్) వండుగ వేడుకలను జరుపుకున్నారు. శనివారం ఉదయం పట్టణంలోని అన్ని మసీదుల నుంచి ముస్లీం సోదరులు స్థానిక జెండామాను దగ్గరకు చేరుకుని, అక్కడి నుంచి సామూహికంగా అల్లాను స్తుతిస్తూ పెద్దతిప్పసముద్రం రోడ్డు మార్గం లోని ఈద్గా మైదానం చేరుకుని, పండుగ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సామూహిక ప్రార్థనలు చేయించిన మత గురువు ముఫ్తీ అబ్దుల్లా మాట్లాడుతూ ముస్లీంలు పవిత్ర నెలవంక దర్శనం తరువాతి రోజు బక్రీద్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపు కోవడం ఆనవాయితి. ముస్లీంలు తాము జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో అతి ముఖ్యమైన పండుగల్లో ఈద్ – ఉల్ – అదా కూడా ఒకటని, పండుగ ప్రత్యేక ప్రార్థనల అనంతరం వారి శక్తి కొద్దీ కొందరు ముస్లీంలు పొట్టేళ్లను ఖుర్బానీగా ఇచ్చి ఆ మాంసాన్ని మూడు భాగాలు చేస్తారు. అందులో మొదటి భాగాన్ని తమ కోసం ఉంచుకుంటారు. రెండవ భాగాన్ని బంధువులకు, మూడవ భాగాన్ని పేదలకు కేటాయించి పంచి పెట్టడం మన ఆచారమన్నారు. అలాగే ప్రజలను ఈతి బాధల నుంచి కాపాడాలని, ముస్లీం యువత చెడు అలవాట్లకు, అసాంఘిక కార్యక్రమాలకు లోనుకాకుండా చూడాలని, ప్రజలు అనారోగ్యం బారిని పడకుండా కాపాడాలని, జనం పరమత సహనంతో సాటి వ్యక్తుల పట్ల ప్రేమ, ఆప్యాయతలు కలిగి ఉండేలా చూడాలని దువా చేశారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ప్రతిఒక్కరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా బి.కొత్తకోట పట్టణ సిఐ జీవన్ గంగాధర్నాథ్ బాబు పర్యవేక్షణలో పోలీస్, సిబ్బంది ఈద్గాతోపాటు పట్టణంలో ఎక్కడా ఎలాంటి అవాంక్షనీయ సంఘటనలకు అవకాశం లేకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా వాహనాల రాకపోకలను కూడా నియంత్రించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు. బి.కొత్తకోటమండలంలోని గ్రామాల్లో ముస్లీంలు బక్రీదు ప్రత్యేక ప్రార్థనలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకుని ఒకరికిమరొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరిఫ్,సంపత్కోటమహమ్మద్ సాదిక్,అహ్మద్ భాష, ఖాదర్ బాషా,మియా,జాఫర్ బై, స్వాతి జిరాక్స్ సెంటర్ చాంద్ బాషా,జిఎం,కో–ఆప్షన్ మెంబర్ నాసర్,ఎస్ఎస్ ఫయాజ్, అయుబ్ భాష,జి.చాంద్ భాష,హైదర్, ,షఫీ, సద్దాం,తదితరులు పాల్గొన్నారు.



# కడప డీసీఎంఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వై.జయప్రకాష్

టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** కడప డైరెక్ట్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్‌గా వై జయప్రకాష్ ఇటీవల పదవిని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు, సంఘ ప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం కూడా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వై జయప్రకాష్‌కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవే పరమోద్ధేశంగా పనిచేయాలన్న ఆశయంతో ఆయన నూతన బాధ్యతలు చేపట్టడం అభినందనీయం అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడప జిల్లాలో వ్యవసాయ మార్కెటింగ్‌ను మెరుగుపరిచే దిశగా డీసీఎంఎస్ కీలకపాత్ర పోషిస్తుంది. వై జయప్రకాష్ లాంటి అనుభవజ్ఞుడి నాయకత్వంలో ఈ సంస్థ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# డియస్సీ టెట్ ప్రత్యేకం

# జాగ్రఫీ



### శ్వేత విప్లవం

- శ్వేత విప్లవం - పాల వెల్లువ లేదా 'ఆపరేషన్ ఫ్లడ్' ప్రాజెక్టుగా పిలుస్తారు.
- 1970లో నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు ప్రారంభించిన ప్రాజెక్టు
- పాల ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలో ప్రథమస్థానంలో ఉన్నది.
- భారతదేశంలో శ్వేతవిప్లవానికి రూపశిల్పి మరియు పితామహుడు డాక్టర్ వర్గిస్ కురియన్
- వర్గిస్ కురియన్‌ను భారతదేశ పాల మనిషిగా (మిల్క్ మాన్ ఆఫ్ ఇండియా) గా పిలుస్తున్నారు.
- గుజరాత్‌లో ఆనంద్ జిల్లాను భారతదేశ పాల రాజధానిగా ప్రసిద్ధి చెందింది.
- ఇది అమూల్ త్రిమూర్తులు : త్రిభువందాస్ పటేల్, వర్గీస్ కురియన్ మరియు హెచ్‌ఎమ్ దలయ ద్వారా అమూల్ డెయిరీ మరియు దాని పాల విప్లవానికి ప్రసిద్ధి చెందింది.
- శ్వేతవిప్లవం 2.0 సెప్టెంబరు 19, 2024న పాలఉత్పత్తి పెంచడం, డెయిరీ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, సహకార సంఘాలను బలోపేతం చేయడం, పశువుల పెంపకాన్ని మెరుగుపరచడం కోసం ప్రారంభించారు.
- ఆపరేషన్ ఫ్లడ్ అనేది ప్రపంచంలోనే అతిపెద్ద సమగ్ర డెయిరీ అభివృద్ధి కార్యక్రమం.
- శ్వేతవిప్లవంను ఇరాన్‌లో 1963లో షా మహమ్మద్ రెజా పహ్లావి ప్రారంభించారు.
- డాక్టర్ వర్గిస్ కురియన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబరు 26ను జాతీయ పాల దినోత్సవంగా జరుపుకుంటారు.
- పశ్చిమ బెంగాల్‌లోని ఇచ్ఛమతి సహకార పాల సంఘం మరియు తెలంగాణలోని ములకనూరు మహిళా పరస్పర సహాయ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు అనేవి మహిళలచే నిర్వహించబడుతున్నాయి.

### శ్వేత విప్లవం - ప్రాక్టీస్ బిట్స్

**1. శ్వేత విప్లవ పితామహుడు ఎవరు?**
1. నార్మన్ బోర్లగ్
2. హరిలాల్ చౌదరి
3. వర్గిస్ కురియన్
4. ఎమ్.ఎస్. స్వామినాథన్



**2. శ్వేత విప్లవానికి ఉద్దేశించినది ఏది?**
ఎ. వెన్న బి. నెయ్యి
సి. జున్ను
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ మరియు సి

**3. క్రింది వానిలో శ్వేత విప్లవం 2.0లోని అంశాలు ఏవి?**
ఎ. ప్రతి రాష్ట్రంలో రాష్ట్రస్థాయి యూనియన్ ఏర్పాటు చేయడం
బి. పాల సంఘాలను ఏర్పాటు చేయడం
సి. స్థిరత్వం (పాడి రంగంలో)
డి. పాడి రంగంలో వృత్తికారత
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**4. ఆపరేషన్ ఫ్లడ్ కార్యక్రమం దేనికి ఉద్దేశించినది?**
ఎ. పాలు బి. వెన్న
సి. నెయ్యి డి. జున్ను
1. ఎ మరియు బి 2. బి మరియు సి 3 . ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**5. ఆపరేషన్ ఫ్లడ్ అనే కార్యక్రమం ఎపుడు ప్రారంభం అయినది?**
1. 1970 2. 1965
3. 1966 4. 2005

**6. ప్రపంచ పాల ఉత్పత్తిలో భారతదేశం ఎన్నవ స్థానంలో ఉన్నది?**
1. 1వ 2. 2వ
3. 3వ 4. 4వ

**7. భారతదేశం యొక్క పాల రాజధాని అని దేనిని పిలుస్తారు?**
1. గాంధీనగర్ - గుజరాత్ 2. ఆనంద్ - గుజరాత్
3. పోరుబందర్ - గుజరాత్ 4. అహ్మదాబాద్ - గుజరాత్

**8. పాల ఉత్పత్తిలో వరుసక్రమంలో ఉన్న రాష్ట్రాలను గుర్తించండి?**
1. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్
2. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్
3. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్
4. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్

**9. శ్వేతవిప్లవం 2.0 ఎప్పుడు ప్రారంభించారు?**
1. సెప్టెంబరు 18, 1970
2. సెప్టెంబరు 19, 1980
3. సెప్టెంబరు 18, 2024
4. సెప్టెంబరు 19, 2024

**10. భారతదేశ పాల మనిషి అని ఎవరిని పిలుస్తారు?**
1. వర్గిస్ కురియన్ 2. ఎమ్.ఎస్. స్వామినాథన్
3. హరిలాల్ చౌదరి 4. బి.వి. రావు

**11. భారతదేశంలోని అతిపెద్ద పాల సహకార సంస్థ ఏది?**
1. మిల్మా - కేరళ 2. అమూల్ - గుజరాత్
3. నందిని - కర్ణాటక 4. ఆవిన్ - తమిళనాడు

**జవాబులు :**
1)2, 2)3, 3)4, 4)4, 5)1, 6)1, 7)2, 8)3, 9)4, 10)1, 11)2




పాదం సుధాకర్
ఫ్యాకల్టీ

# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING Mising Numbers

Q. Find the missing number




A. 670 B. 690
C. 680 D. 685
Ans. : (B) 690
Explanation : From the above circles, Square the four values
$=1^2+3^2+4^2+5^2$
$=1+9+16+25=51$
Multiply with 10 --> 51X10=510.
That is Circles middle value.
Similarly
$2^2+3^2+4^2+6^2 = 4+9+16+36=65$
Multiply with 10, we get 65x10=650
Third Circle Value
$0^2+1^2+2^2+8^2=0+1+4+64=69x10=690$

Q. 17,25,150,662, 1993, 4737, ?
A. 8990 B. 9170
C. 7370 D. 8620
E. 9650
Ans. : E
Explanation :
$17+2^3=17+2x2x2=17+8=25$
$25+5^3=25+5x5x5=25+125=150$
$150+8^3=150+8x8x8=150+512=662$
$662+11^3=662+11x11x11$
$=662+1331=1993$
$1993+14^3=1993+14x14x14$
$=1993+2744=4737$
$4737+17^3=4737+4913=9650$

Q. Find the missing number in the given series :
24, 24, 36, 72, 180
A. 280 B. 480
C. 360 D. 540 E. 320
Ans. : (D); 540
Explanation :
24x1=24
24x1.5=36
36x2=72
72x2.5=180
180x3=540 is missing number.

Q. From the given series find the missing number.
44, 72, 104, 140, 180, ?
A) 210 B) 205
C) 315 D) 224
Ans. : D) 224
Explanation :
4x11=44
6x12=72
8x13=104
10x14=140
12x15=180
14x16=224 is missing number.

Q. 12, 54, 84, 104, 116, 122, ?
A) 124 B) 127 C) 128
D) 120 E) None of these.
Ans. : (A) 124
Explanation :
$12+7^2-7=12+7x7-7=12+49-7=54$
$54+6^2-6=54+6x6-6$
$=54+36-6=54+36-6=54+30=84.$
$84+5^2-5=84+25-5=84+20=104$
$104+4^2-4=104+16-4=104+12=116$
$116+3^2-3=116+9-3=116+6=122$
$122+2^2-2=122+4-2=122+2=124$

Q. 378, 297, 233, 184, 148. From the given series, find the missing number :
A) 121 B) 120 C) 123
D) 122 E) 125
Ans : (C) 123
Explanation :
$378-9^2=378-81=297$
$297-8^2=297-64=233$
$233-7^2=233-49=184$
$184-6^2=184-36=148$
$148-5^2=148-25=123$ is the missing number.

Q. Find the missing number :
2, 17, 121, 729, ?, 14601
A) 3649 B) 3278 C) 3962
D) 3783 E) 3564
A) 3649
Explanation :
2x8+1=16+1=17
17x7+2=119+2=121
121x6+3 = 726+3=729
729x5+4=3645+4=3649
3649x4+5=14596+5=14601

Q. 52, 274, 404, 472, 502, ?
A) 517 B) 522 C) 512
D) 532 E) 412
Ans. : (C) 512
Explanation :
$52+6^3+6=52+216+6=274$
$274+5^3+5=274+125+5=404$
$404+4^3+4=404+64+4=472$
$472+3^3+3=472+27+3=502$
$502+2^3+2=502+8+2$
=512 is missing number.

Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous), Madanapalli



# ఖనిజ సంపద దోపిడీ కోసమే ఆపరేషన్ కఘార్

- మావోయిస్టుల మృతదేహాలను బంధువులకు అప్పగించాలి - రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు డిమాండ్




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆపరేషన్ కఘార్ ను వెంటనే ఆపాలని సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎస్టియు కార్యాలయంలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఈసీకే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.టి.ఎం శివ ప్రసాద్,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమల సుదర్శన్,సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు,శాంతి సంఘీ భావం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జివి శివకుమార్, ఏపీసీఎల్సి నాయకులు నాగేశ్వర రావు,ఐలు నాయకులు న్యాయ వాది సోమశేఖర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం శత్రు దేశాలతో నరహంతకులైన ఉగ్రవాదంతో చర్చలు జరుపు తుందని,ఈ దేశంలో మౌలిక సమస్యలు పరిష్కారం చేయాలని పేదరిక నిర్మూలన దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్న మావోయిస్టులపైన ఆపరేషన్ కఘార్ ప్రారంభించడం సరైనది కాదని,శాంతి చర్చలు జరపాలని ప్రభుత్వానికి మావోయిస్టులు ఇప్పటికే నాలుగు లేఖలు రాసిన,కేంద్ర ప్రభుత్వం చర్చలకు నిరాకరిస్తుందన్నారు. కాల్పుల్లో చనిపోయిన మావోయిస్టుల శవాలను కూడా తన బంధువులకి ఇవ్వకుండా అతికిరాతనంగా వ్యవహరిస్తుందని,కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 25 పైన దాడి చేస్తుందని వ్యక్తి స్వేచ్ఛను హరిస్తుందన్నారు. ప్రభుత్వం విప్లవకారులని చంపగలరేమో కానీ విప్లవాన్ని చంపలేరాన్నారు. శాంతి చర్చలతోనే సమస్యను పరిష్కారం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 12వ తేదీ మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆపరేషన్ కఘార్ ను ఆపాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప నియోజకవర్గం మురళి,విసికే పార్టీ,మాల మహానాడు,బహుజనసేన నాయకులు పాల్గొన్నారు.

# రేవూరికీ రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇవ్వాలి

- టిఎన్ఎస్ఎఫ్ విజ్ఞప్తి ఘనంగా విద్యార్థినేత రేవూరి వేణుగోపాల్ పుట్టినరోజు వేడుకలు

**రాజంపేట,మేజర్ న్యూస్ :** విద్యార్థినేత,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ప్రోగ్రామ్స్ కమిటీ కో- ఆర్డినేటర్ రేవూరి వేణు గోపాల్ పుట్టినరోజు సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ ఆధ్వర్యంలో పేదలకు భోజనం ప్యాకెట్లు పంచిపెట్టి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలి శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో చేరి విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు చేస్తూ,వైకాపా ప్రభుత్వం అనేక రకాలుగా బెదిరింపులకు పాల్పడుతూఅక్రమకేసులుబనాయించిన వెన్ను చూపకుండా పోరాటం చేసిన వ్యక్తి రేవూరి వేణుగోపాల్ అని ఈ సందర్భంగా తెలియ జేశారు. విద్యార్థి వ్యతిరేక విధానాలపై నిరంతరం రాజీ లేని పోరా టాలు చేసిన వ్యక్తి రేవూరి వేణుగోపాల్ అన్నారు. పార్టీకి చేసిన వారి



సేవలను గుర్తించి రాష్ట్రస్థాయి నామినేటెడ్ ప్రోటోకాల్ పదవిని వారికి ఇవ్వాలని పోలి శివకుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ ఎస్ఎఫ్,తెలుగుయువత,పార్టీకిసంబంధించిననాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నాం: సిఐటియు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే విధంగా కార్మిక చట్టాలలో మార్పులు చేసింది. ఆ మార్పులను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ అన్నారు. ఆయన శనివారం రైల్వే కోడూరులో విలేకరుల సమావేశంలోసిఐటియు ఆఫీసులో మాట్లాడుతూ పని గంటలు ఎనిమిది గంటలను పది గంటలకు పెంచటం మహిళా కార్మికులతో పని చేయించుకునేవిధంగా మార్పు చేయటం, ఓవర్ టైమ్‌ను పెంచటం వంటి మార్పులను కార్మిక చట్టాలలో మార్పులు చేసిందని విమర్శించారు. దీనినిబట్టే ఇది కార్మిక అనుకూల ప్రభుత్వామో, కార్మిక వ్యతిరేక ప్రభుత్వమో అర్థం అవు తుందని విమర్శించారు. ఇప్పటికే మహిళలపై లైంగిక వేధింపులు హత్యలు అత్యాచారాలు జరుగుతున్నాయని అలాంటిది రాత్రిపూట పనులు చేయిస్తే మహిళలకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక చట్టాలలో చేసిన మార్పులను వెంటనే ఉపసంహరించుకోవాలని లేకపోతే కార్మికవర్గం వీధిపోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఇన్ఫోసిస్ నారాయణమూర్తి, ఎల్ ఈ టి సుబ్రమణ్యన్‌లు కార్మికుల శ్రమను దోపిడీ చేసి లాభాలు గడిరచేందుకు మాట్లాడుతున్నారని, దానిని నిజం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెస్తున్న లేబర్ కోడ్స్‌కు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం కార్మిక చట్టాలలో మార్పులు చేసిందని అన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్మిక అనుకూల విధానాలు




తెస్తామని చెప్పి ఇప్పుడు పెట్టుబడిదారులకు అనుకూల విధానాలు అనుసరిస్తున్నారని, కార్మికులతో పెట్టుకున్న ప్రభుత్వాలు మనుగడ లేదన్నారు ఇప్పుడు రాత్రిపూట మహిళా కార్మికులతో పని చేయిం చటం అంటే వారికి మాన ప్రాణాలకు రక్షణ లేకుండా చేయటమేన న్నారు. మహిళలుపని చేసే చోట లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు వేయాల్సి ఉందని ఇప్పటికీ ఆ కమిటీలు ఎక్కడ వేశారో ప్రభుత్వ పరిశీలన కూడా లేదని అన్నారు. వెంటనే కార్మిక చట్టాలలో చేసిన మార్పులను క్యాబినెట్ చేసిన నిర్ణయాలని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, మండల కార్యదర్శి పి జాన్ ప్రసాద్ సహాయ కార్యదర్శి, నగరిపాటి ఆనంద్ పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా జరుపుకున్న బక్రీద్ పండుగ



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజ కవర్గం లోని ముస్లింలు బక్రీద్ పండుగను శనివారం అత్యంత వైభవంగా జరుపుకు న్నారు. ఉదయ ఆరు గంటలకే స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి ఎనిమిది గంటలకల్లా దర్గా వద్దకు చేరుకున్నారు. రెండు రోజుల మునుపే ప్రార్థన స్థలాలైన ఈద్గాలను శు భ్రపరిచారు. నియోజకవర్గంలో పీలేరు పట్టణంలో ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్నారు దీని తర్వాత కలికిరి కలకడ గుర్రంకొండ కె.వి పల్లి లోని లక్ష్మీ రెడ్డి గారి పల్లిలో ముస్లింలు ఉన్నారు. మత గురువులు బక్రీద్ పండుగను గురించి పండుగ యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. ముస్లిం షరియత్ మేరకు మూగజీవాలను కోసి వండి తినే పండుగ అయినందున జిల్లా స్థాయి అధికారు పొటెండ్లు మేక పోతులు మాత్రమే తమ తమ ఇండ్లలో కుర్బానీ ఇచ్చుకోవాలని పశువులను గోవు లను ఒంటెలను వద చేయరాదని పత్రికా ప్రకటనలు చేసి ఉన్నారు. అధికారుల ఆదేశాన్ని అందరూ పాటించారు. 15 రోజు లకు మునుపే ధనవంతులు వారపు సంతలలో పొట్టెండ్లను మేక పోతులను కొనుగోలు చేసి వాటిని తమ బిడ్డల వలె పశువు దాన పెట్టి మేపారు . ప్రార్థన ముగి ంచిన తర్వాత ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సంద ర్భంగా పీలేరు శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాజీ శాసనసభ్యుడు చింతల రామచంద్రారెడ్డి ముస్లిం సోదరులకు సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.

# వాహనాలను తనిఖీ చేసిన సీఐ బాబు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం గ్రామ శివారులో మూలపల్లె క్రాస్ వద్ద శనివారం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు విస్తృతంగా వాహనాలు తనిఖీచేబట్టి పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధిం చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లా డుతూ విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టగా కొంత మంది ద్విచక్ర వాహనదారుల పత్రాలు, లైసెన్స్ లేని వారికి ఫైన్ విధించా మన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ద్విచక్ర వాహ నదాలకు సూచించారు. పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనాలను గుర్తించి ఒక్కొక్క వాహనానికి రూ. 185 చొప్పున జరిమానా విధించామన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరిం చాలని సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకటేశ్వర రెడ్డికి పితృ వియోగం

అశ్రునయనాల మధ్య ముగిసిన అంత్యక్రియలు

**సంబేపల్లి, మేజర్‌న్యూస్:** ఏపి ఎన్జిజిఓ రాయచోటి తాలూకా శాఖ అధ్యక్షుడు వెంక టేశ్వర రెడ్డికి పితృ వియోగం కలిగింది. వారి తండ్రి దండు కృష్ణారెడ్డి(80) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. స్వగ్రామమైన సంబేపల్లె మండలం గుట్టపల్లె గ్రామం అంకిరెడ్డిగారి పల్లె లో శనివారం అంత్యక్రి యలు నిర్వహించారు. కుటుంభ సభ్యులు, బంధువులు, స్నేహితులు,పలు ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు కృష్ణారెడ్డి మృతిపట్ల సంతాపం తెలిపారు. వెంకటేశ్వర రెడ్డికుటుంబసభ్యులను పరామర్శించి, ఓదా ర్చారు. ఈకార్యక్రమంలో రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యుడు యర్రపురెడ్డివిశ్వనాథరెడ్డి, వైద్య మిత్రల సంఘనాయకుడుకొండేటిప్రసాద్ నాయుడు, యండపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందిసిహెచ్‌ఓలలితకుమారి, రవి కుమా ర్,రమణమ్మ,టి సుజాత, అంజలి, శివమ్మ, అంజనమ్మ నివాళులు అర్పించారు.

